17వ వసంతంలోకి సూర్య

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

మంగళవారం 9 జనవరి 2024 పేజీలు : 12

## జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 05) : ప్రజా వాణి కార్యక్రమంలో వచ్చే సమ స్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్క రించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి ప్రతిమ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. సోమవారం సమీకృత జిల్లా కార్యా లయాల సము దాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి మిగతా 2లో

## నిర్దిష్ట గడువులోపు సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలి

-వీసీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీ.ఎస్ శాంతికుమారి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జనవరి 05) : నిర్దిష్ట గడువులోపు సీ.ఎం.ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాన్ని సాధించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సీ.ఎం.ఆర్ ప్రగతిపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ జరిపించి, కోటా మేరకు భారత ఆహార సంస్థ (ఎఫ్ సీ ఐ)కు బియ్యం నిల్వలు చేరవేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. గత డిసెంబర్ 31 నాటికే ఎఫ్.సి.ఐకి సీ.ఎం.ఆర్ కోటాను చేరవేయాల్సి ఉన్నప్పటికీ, అనేక జిల్లాలలో మిల్లింగ్ ప్రక్రియ పెద్ద ఎత్తున పెండింగ్లోనే ఉండిపోయిందని అన్నారు. ఈ నెల 21 వరకు ఎఫ్.సీ.ఐ గడువు పొడిగించినందున, నిర్ణీత సమయంలోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలు చేరేలా చూడాలన్నారు. ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, రైస్ మిల్లుల వారీగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. మిల్లర్లు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు మిల్లింగ్ జరిపేలా కృషి చేయాలని, ప్రతి రోజు కనీసం 80 నుండి 90 శాతానికి పైగా మిల్లింగ్ నిర్వహిస్తే తప్ప నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా బియ్యం నిల్వలను చేరవేయడం సాధ్యం కాదన్నారు. మిగతా 2లో

### ప్రజా పాలన దరఖాస్తులను

## వేగంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి : మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 08)ః ప్రజా పాలన సందర్భంగా స్వీకరించిన దరఖాస్తులను వేగంగా కంప్యూటరీకరణ చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ డా.అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో ప్రజా పాలన ధరకాస్తుల కంప్యూటరీకరణ, కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం, యాసంగిపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్‌లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మిగతా 3లో



## క్రీడలు శారీరక శక్తిని పెంపొందిస్తాయి

మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 08); విద్యార్థులకు, ప్రతి ఒకరికి క్రీడలు శారీరక శక్తిని పెంపొందిస్తాయని మాజీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పదో డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ టేకుల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నాదర్గుల్ గ్రామం కే ఎన్ ఆర్ క్రికెట్ గ్రౌండ్ లో జై కిసాన్ క్రికెట్ టోర్నమెంట్ను రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... క్రీడలతో ఐకమత్యం స్నేహభావం పెరగడమే కాక వ్యక్తులలో బలమైన శక్తి చేకూరుతుందని దీనితో భవిష్యత్తులో మంచి యువత తయారు అవుతారని అన్నారు. మిగతా 2లో

## ప్రజావాణికి 106 దరఖాస్తులు

- సమస్యలను వేగవంతంగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 08)ః ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 106 ఫిర్యాదులను అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, జెడ్పి సీఈఓ జానకి రెడ్డి, డిఆర్‌డిఓ కృష్ణన్‌లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఇట్టి దరఖాస్తులను సంబంధిత అధికారులకు అంద జేసి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచరాదని అన్నారు. మిగతా 3లో

# గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష గడువు పొడిగింపు



అదనపుకలెక్టర్లతో కలిసి పోస్టర్‌ను విడుదల చేస్తున్న శంషాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కూకుట్ల యాదయ్య

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 05) : తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల, గిరిజన సంక్షేమ గురుకుల, మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల మరియు జనరల్ గురుకులాల 5వ తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్ష తేది 11-02-2024 ఉదయం 11:00 నుండి 01:00 గంటల వరకు నిర్వహించబడును. ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేయుటకు చివరి తేది 06-01-2024 ఉండగా అది ఇప్పుడు విస్తృత ప్రచారం కొరకు 20-01-2024 వరకు పొడగించడమైనది. దీనికి గాను ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు అర్హులు. మీ దగ్గరలో ఉన్న మీసేవ సెంటర్లలో లేదా ఇంటర్నెట్ సెంటర్లలోకి వెళ్లి ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చును. ఇట్టి 20-01-2024 వరకు పొడగించబడిన ప్రవేశ పరీక్ష యొక్క పోస్టర్‌ను రంగారెడ్డి జిల్లా ప్రజావాణి సమీక్షా సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌లు ప్రతిమా సింగ్ (లోకల్ బాడీస్), శ్రీ భూపాల్ రెడ్డి (రెవిన్యూ), సంగీత (డి.ఆర్.ఓ), కుమారి (ఎస్.డి.ఓ) ఇతర జిల్లా అధికారుల సమక్షంలో విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమంలో కూకుట్ల యాదయ్య-ప్రిన్సిపాల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల మరియు ఎం. వేంకట నారాయణ పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల వివరాలు వేగంగా కంప్యూటరీకరించాలి

**- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 05) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన (6) ఆరు గ్యారెంటీల, కార్యక్రమం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను అభ్యర్థులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న డాటాను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా స్పష్టమైన సమాచారాన్ని కంప్యూటరీకరణ చేయుటకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సిబ్బందిని నియమించామని, వారి ద్వారా అట్టి డాటను నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో చేపట్టిన కంప్యూటరీకరణ ప్రక్రియను తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, సూపర్ వైజర్ ఆఫీసర్స్, వార్డు ఆఫీసర్స్, తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి









మొయినాబాద్ మేజర్ న్యూస్ : అర్హులైన 88 మందికి కళ్యాణ లక్ష్మి ద్వారా 88 లక్షల పదివేల 208 రూపాయల చెక్కులను సోమవారం స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి పేదల పాలిట పెద్దన్నగా కెసిఆర్ ఈ కళ్యాణ లక్ష్మి పథకాన్ని చేపట్టి పేదల కుటుంబానికి పెద్ద కొడుకు అయ్యాడు అన్నారు కులమతాలకతీతంగా ప్రతి ఆడపడుచు పెళ్లికి అందించే ఈ కళ్యాణ లక్ష్మి పథకాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే కొనసాగించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్షత్రం జవంత్ జడ్పిటిసి కాలే శ్రీకాంత్ తాసిల్దార్ గౌతమ్ కుమార్ ఎంపీడీవో సంధ్య ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

**లాలాపేట్ గ్రామపంచాయితి భవనం ప్రారంభం :ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 8 ): గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం కొందుర్గు మండల పరిధిలోని లాలాపేట్ గ్రామంలో నూతన గ్రామ పంచాయితి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. పార్టీలను ప్రక్కన బెట్టి ప్రతి ఒక్కరు అభివృద్ధి వైపు మొగ్గు చూపాలని తెలిపారు. గ్రామ ప్రజలు సమిష్టి కృషితో మెలగాలని వివరించారు. గ్రామ అభివృద్ధికోసం అందరు కలిసికట్టుగా పనిచేస్తే ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని అని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆంజనేయులు ఎమ్మార్వో రమేష్‌కుమార్ సర్పంచ్ రామ్‌రెడ్డి ఉపసర్పంచ్ కృష్ణయ్య ఉపసర్పంచ్ నర్సిములు,యాదయ్య గోపాల్, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ నూతన కాలెండర్ ఆవిష్కరణ



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 08):కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 2024 నూతన కాలెండర్ ను సోమవారం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు దేవరశెట్టి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు సురసాని శేఖర్ రెడ్డి , నర్ల నరసింహ , గానుగుపేట అంజమ్మ , తీగల జగదీశ్వర్ రెడ్డి , సత్తినేని వెంకటరాంరెడ్డి ,సదా పాండురంగారెడ్డి ,సంఘ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలి

***మొదటిపేజీ తరువాయి...*** కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, డిఆర్ఓ సంగీత లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి ప్రతిమ సింగ్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (140) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక శక్తిని పెంపొందిస్తాయి

***మొదటిపేజీ తరువాయి...*** ప్రతి ఒక్కరు క్రీడలు శారీరకంగా శక్తిని పెంపొందిస్తాయని మంత్రి తెలిపారు. బి ఎం సి లో జై కిసాన్ క్రికెట్ పదో డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ టేకుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... మూడు రోజులు (8,9,10,) తారీకుల వరకు జరిగే క్రికెట్ టోర్నమెంట్ లో దాదాపు 9 టీంలు పాల్గొన్నాయనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బి ఆర్ ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, స్థానిక కార్పొరేటర్ బొద్ర మోని రోహిణి రమేష్ ముదిరాజ్, సొసైటీ సహకార బ్యాంక్ చైర్మన్ మర్రి నరసింహారెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు మర్రి జగన్మోహన్ రెడ్డి, నాయకులు పెద్ద బావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, కీసర విజయభాస్కర్ రెడ్డి, బంగారు బాబు, పి మల్లారెడ్డి, బొద్రా మోని గణేష్, బి. మధు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట గడువులోపు సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలి

***మొదటిపేజీ తరువాయి...*** దీనిని దృష్టిలో పెట్టుకుని రైస్ మిల్లులను అధికారులు నిరంతరం సందర్శిస్తూ, పూర్తి స్థాయిలో మిల్లింగ్ జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. కేటాయించిన ధాన్యం నిల్వలను పరిశీలించాలని, ఎక్కడైనా పక్కదారి పట్టించినట్లు, అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పీ.డీ.ఎస్ బియ్యం రీసైక్లింగ్ దందాను నిరోధించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద కుటుంబాలకు అందించే రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని, పోలీసు అధికారులను సమన్వయము చేస్తూ, అక్రమార్కులను గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

అభయహస్తం దరఖాస్తులను సకాలంలో అప్లోడ్ చేయాలి : సీ.ఎస్

కాగా, ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా అభయహస్తం గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్లకు సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా నిర్ణీత గడువులోపు ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. రోజువారీగా నమోదు తీరును పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో ఎక్కడైనా సమస్యలను గుర్తిస్తే వాటిని పరిష్కరించాలని హితవు పలికారు. ఈ విషయమై కలెక్టర్ శశాంక మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ద్వారా జిల్లాలో వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందని, ప్రతిరోజూ దరఖాస్తులు అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పెండింగ్ లేకుండా పూర్తి స్థాయిలో దరఖాస్తులు ఆన్ లైన్ లో నమోదు చేయిస్తామని అన్నారు. కాగా, ప్రజా పాలన కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలో విజయవంతంగా నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి ప్రశంసించారని సీ.ఎస్ తెలుపుతూ, కలెక్టర్లను అభినందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డీఎస్ఓ మనోహర్ రాథోడ్, సివిల్ సప్లయిస్ డీ.ఎం విజయలక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లికి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకుల సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 08): తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావును సోమవారం కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినట్లు మాడ్గుల మండలం దొడ్లపహాడ్ 1వ వార్డుసభ్యులు ఏదుల మల్లేష్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా హైద్రాబాద్‌లోని మంత్రి చాంబర్‌లో జూపల్లిని కలిసి శాలువాలతో సత్కరించి గీతాకార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవచూపాలని కోరినట్లు ఆయన వివరించారు. మంత్రిని కలిసి సత్కరించినవారిలో దొడ్లపహాడ్ కాంగ్రెస్ బూత్‌కమిటి అధ్యక్షులు కాయితి అభినంధన్‌రెడ్డి, కొల్లాపూర్ ఎంపిటిసి సభ్యులు కొండల్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఉన్నట్లు మల్లేష్ గౌడ్ తెలిపారు.

# ప్రజావాణికి 106 ధరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి...



ప్రజావానిలో ఫిర్యాదుదారులు

అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా తప్పులు దొర్లకొండ వేగవంతంగా ఆన్ లైన్ నమోదు పనులు పూర్తి చేయాలన్నారు. టీం లీడర్లు ప్రతి రోజూ రెండు షిఫ్టులలో పనిచేయాలని ఉదయం సాయంత్రం పది మంది చొప్పున 20 మంది కంప్యూటర్ ఆపరేటర్లతో రోజుకు వెయ్యి దరఖాస్తులను వెబ్ సైట్ లో నమోదు చేయాలని అన్నారు. నమోదు చేసేటప్పుడు దరఖాస్తుదారని ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నెంబర్, ఎల్పిజి గ్యాస్, పట్టాదారు పాసు బుక్కు నంబరు, ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డు నంబర్లు, తప్పులు దొరలకుండా సరిగా నమోదు చేయాలని సూచించారు. డాటా ఎంట్రీ చేసిన దరఖాస్తులను సురక్షితంగా భద్రపరచాలని, దరఖాస్తులలో ఏమైనా అనుమానాలు ఉంటే దరఖాస్తుదారునికి ఫోన్ చేసి నివృతి చేసుకున్న పిదప తప్పులు లేకుండా ఆన్ లైన్ నమోదు చేయాలన్నారు. ఇట్టి పనులలో ప్రత్యేక అధికారులు పూర్తి బాధ్యతతో టీం లీడర్ల సహకారంతో పారదర్శకంగా శనివారం వరకు పూర్తి చేయాలని సూచించారు. పనులలో నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సిన అవసరం ఉందని, సంక్రాంతి పండుగకు ముందు ఏర్పాట్లు అన్ని చేసుకొని పండగ తర్వాత ప్రత్యేక తరగతులు నిర్వహించి, జిల్లాలో ఈ సంవత్సరం మంచి ఫలితాలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈనెల 11న నిర్వహించే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులందరూ తమ నివేదికలతో తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల కబ్జాలపై మేడిపల్లి తహసీల్దారు మౌనం!

- ప్రభుత్వ స్థలాలలో వెలసిన నిర్మాణాలపై తూతూ మంత్రంగానే చర్యలు
- కూల్చివేతలకు జంకుతున్న రెవిన్యూ యంత్రాంగం



పీర్జాదిగూడ, మేజర్ న్యూస్ (జనవరి 08): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూముల కబ్జాలపై మేడిపల్లి తహసీల్దారు వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. సర్వే నంబర్ 63/ 26 నుంచి 63/ 30 వరకు ఉన్న ప్రభుత్వ భూమిలో కొన్ని రోజులుగా సాగుతున్న కబ్జాలను అడ్డుకోవడంలో, చర్యలు తీసుకోవడంలో తహసీల్దారు నాన్చివేత ధోరణి వెనుక పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తహసీల్దారు కబ్జాదారులతో కుమ్మక్కు కావడంతోనే వారు మౌనం వహిస్తున్నారన్న ప్రచారం జోరుగా జరుగుతోంది. ప్రభుత్వభూముల కబ్జాలపర్వం వెనుక రెవిన్యూ అధికారులకు భారీ ఎత్తున ముడుపులు అందడం వల్లనే కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాదారుల కబంధ హస్తాల్లోకి వెళుతోంది. ఒక వైపు ప్రభుత్వ భూములను కాపాడాలంటూ జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలను జారీ చేసినా మేడిపల్లి రెవిన్యూ అధికారులు పెడచెవిన ఎడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. కొంతమంది దళారులు అధికారులకు, కబ్జాదారుల మధ్యవర్తిత్వం వహించి కోట్ల విలువైన భూములను అప్పనంగా దారాదత్తం చేస్తున్నారు. అధికారుల అండ పూర్తి స్థాయిలో ఉండటం వల్లనే కబ్జాదారులు మరింత బరితెగించి కబ్జాలకు పాల్పడుతున్నారు. కబ్జాలకు సంబందించి రెవిన్యూ అధికారులకు పెద్దఎత్తున ఫిర్యాదులు అందుతున్నా వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా కబ్జాదారులకు అన్ని విధాలుగా వత్తాసు పలుకుతుండటం గమనార్హం. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూమిని గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అప్పటి జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను తుంగలో తొక్కిన మేడిపల్లి రెవిన్యూ అధికారులు కబ్జాదారులను ప్రోత్సహించడంపై ఎద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ భూములను తమ స్వంత ఆస్తుల్లా కబ్జాదారులకు అప్పగించడంలో అధికారుల పాత్ర అధికంగా ఉండటం వల్ల ఖాళీ స్థలం కనిపిస్తే చాలు ఆక్రమించడానికి కబ్జాదారులు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల బొ డుప్పల్లో కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములన్నీ అన్యాక్రాంతమైనా ఇంతవరకు వాటిని పరిరక్షించిన పాపాన పోలేదని స్థానికులు ఆరో పిస్తున్నారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రయత్నిస్తున్న రెవిన్యూ అధికారులను కబ్జాదారులు బరితెగించి బెదిరింపులకు గురి చే స్తున్నట్లు తెలిసింది. అందుకే అధికారులు భూకబ్జాలను తొలగించడానికి జంకుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు భూకబ్జాల వెనుక అధికారులకు భారీ ఎత్తున ముడుపులు స్వీకరించడం వల్లనే ఆక్రమణలను తొలగించే ప్రయత్నాలు చేయడం లేదనే ప్రచారం జరుగుతోంది. భూకబ్జాలు జరుగుతున్నట్లు అధికారులకు స్పష్టంగా తెలిసినా వాటిని పరిరక్షించడంలో ఎందుకు వెనుకంజ వేస్తున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

# కొడంగల్ క్యాంపు కార్యాలయంలో పూజలు

## పూజల్లో పాల్గొన్న సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి



క్యాంపు కార్యాలయంలో పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 6): కొడంగల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్ చైర్ పర్సన్ ఉషారాణి తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొడంగల్ పట్టణంలోని సన్‌సిటి కాలనీలో గల క్యాంపు కార్యాలయ శుద్ధితో ముస్తాబు చేసి వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, ఆర్డీవో, కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్‌కుమార్, డిప్యూటి తహసీల్దార్ సురేశ్, వివిధ శాఖల అధికారులు హజరయ్యారు. కొడంగల్ అభివృద్ధి కేంద్రంగా కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారిగా నియామకమైన కుంచాల వెంకట్‌రెడ్డి తన కార్యకలపాలను క్యాంపు కార్యాలయం నుంచి చేపట్టనున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కట్కం శివకుమార్‌గుప్త, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, రఘువర్ధన్‌రెడ్డి, ఆవుటి శేఖర్, నర్సిములుగౌడ్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి వార్ల విజయ్‌కుమార్, నాయకులు శ్రీరాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, సర్పంచ్‌లు బి.పకీరప్ప, శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, నర్సిములునాయుడు, రాంరెడ్డి, దేశ్యనాయక్‌తో పాటు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కడా ప్రత్యేకాధికారిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి తదితరులు

### ప్రజా పాలన ధరఖాస్తులను

# వేగంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వానాకాలం, యాసంగి 2022-23 సంబందించి మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం రోజువారి లక్ష్యాలను పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన (6) గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కంప్యూటరికరీణ వేగవంతంగా స్పష్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ మంత్రి గారి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు వెంటవెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలు పూర్తి చేసే వరకు సంబంధిత మిల్లులను తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేశ్వర్ పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అంకిరెడ్డిపల్లి గ్రామస్థులు



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

కీసర, మేజర్ న్యూస్ (జనవరి 08): వేల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాలకు అంకిరెడ్డి పల్లి గ్రామంలో గురవుతున్నాయని కాపాడాలని గ్రామస్థులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కీసర మండలంలోని అంకిరెడ్డి పల్లి గ్రామంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల కబ్జాలకు సంబంధించి పూర్తివివరాలతో ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వివరించారు. గ్రామ ఉపసర్పంచ్ కొల్కురి మహేష్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామ నాయకులు పెద్ద ఎత్తున్న ప్రజావాణి సోమవారం తరలివెళ్లారు. అంకిరెడ్డి పల్లి గ్రామంలో సర్వే నంబర్ 918లో 295 ఎకరాలు, 886లో 19 ఎకరాలు, 889లో 10 ఎకరాలు చొప్పున మొత్తంగా 324 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని దానిని కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా కబ్జా చేసి ప్రహరీలు నిర్మిస్తున్నారని కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. గ్రామస్థులు సింగారం నారాయణ, ఇస్తారి శ్రీశైలం, బలరాం, యంజాల రమేష్, బాలయ్య, సత్తయ్య, భూమిని నరసింహ, అంకిరెడ్డిపల్లి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కుంట వంశీ, పి రాజు పాల్గొన్నారు.

# కొడంగల్ అభివృద్ధికి సీఎం దృష్టి

## "కడా" ప్రత్యేకాధికారి కుంచాల వెంకట్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న కడా ప్రత్యేకాధికారి కుంచాల వెంకట్‌రెడ్డి

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 8):
కొడంగల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ (కడా) ప్రత్యేకాధికారి కుంచాల వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్యం, ఇతరాత్ర అన్నింటిని పరిగణలోకి తీసుకొని నివేదిక అందిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న సహజ వనరులు, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ప్రణాళికలతో ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామన్నారు. వృత్తి విద్య నైపుణ్య విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం స్థల సేకరణ జరుగుతుందన్నారు. నియోజకవర్గానికి మంజూరైన గురుకుల పాఠశాలలు భవనాలు లేక ఇతర ప్రాంతాల్లో కొనసాగుతుండటంతో వాటికి స్థలాల కేటాయింపుతో భవన నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు.

# విద్యార్థులు చదువులో రాణించాలి



- కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి
- పదవ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ
- పాల్గొన్న జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 08) : చదువులో రాణించి బంగారు భవిష్యత్తును ఏర్పరుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండలంలోని ఆరుట్ల మోడల్ పాఠశాలతో పాటు పలు గ్రామాల పదవ తరగతి విద్యార్థులకు పీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డితో కలిసి జడ్పిటిసి మర్రి నిత్యనిరంజన్ రెడ్డి ఉచిత స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులుబాగా చదివి 10 కి 10 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ఆరుట్ల మోడల్ పాఠశాలకు గొప్ప గుర్తింపు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతో మంది నేడు ఉన్నతమైన స్థానంలో ఉన్నారని గుర్తుచేశారు. విద్యార్థుల చదువుల కోసం నా సేవ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళ్యాణ్ చక్రవర్తి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షుడు రావుల బాషా, కిసాన్ సెల్ మండల అద్యక్షుడు కావలి బుగ్గరాములు, ఎంఎన్ఆర్ యువసేన నియోజకవర్గ అద్యక్షుడు టేకుల కమలాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదగోని జంగయ్య గౌడ్, గ్రామస్థులు చెరుకు నర్సింహ గౌడ్, మెగావత్ ధర్మా నాయక్, నేనావత్ శంకర్ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలికవసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి పెద్దపీట

- దొడ్లపహాడ్ 2వ వార్డులో రూ.2లక్షలతో చేపట్టే అండర్ డ్రైనేజీని నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి
- సర్పంచ్ గజ్జె విజయనిరంజన్‌గౌడ్, వార్డుసభ్యులతో కలిసి కాలనీల్లో పర్యటించి సమస్యలపై ఆరా
- మండల పరిషత్ నిధులతో ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాముఖ్యత : ఎంపిపి పద్మారెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 08): మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాలు, తాండాల్లో ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తూ మండల పరిషత్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నట్లు మండల పరిషత్ అధ్యక్షురాలు గౌరవరం పద్మారెడ్డి తెలిపారు. గడిచిన నాలుగున్నరేండ్ల కాలంగా తనదృష్టికి వచ్చిన ప్రజాసమస్యలను పరిశీలించి ప్రాధాన్యతా క్రమంలో వాటి పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు వివరించారు. మాడ్గుల మండలం దొడ్లపహాడ్ గ్రామపంచాయతి 2వ వార్డు పరిధిలోని ఎస్సీ కాలనీలో మండల పరిషత్ నిధులు 2లక్షల రూపాయలతో చేపట్టే అంతర్గత మురుగుకాలువ నిర్మాణం పనులకు సోమవారం ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గజ్జె విజయనిరంజన్‌గౌడ్, 1వ వార్డుసభ్యులు ఏదుల మల్లేష్‌గౌడ్, 2వ వార్డుసభ్యురాలు ఎర్రం మంజులకృష్ణ, కాంగ్రెస్ బూత్ కమిటి అధ్యక్షులు కాయితి అభినంధన్‌రెడ్డి, స్థానిక నాయకులు ఎంపిపి పద్మారెడ్డిని శాలువాలతో సత్కరించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి అండర్ డ్రైనేజీనిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మండల పరిషత్ నిధులతో మండలంలోని వివిధ గ్రామాలలో మండల పరిషత్ ప్రాదేశికనియోజకవర్గ సభ్యుల ద్వారా వివిధ సమస్యలు పరిష్కరించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజ్జె విజయనిరంజన్‌గౌడ్, కాంగ్రెస్ బూత్‌కమిటి అధ్యక్షులు కాయితి అభినందన్‌రెడ్డి, 1వ వార్డుసభ్యులు ఏదుల మల్లేష్ గౌడ్, 2వ వార్డుసభ్యురాలు ఎర్రం మంజులకృష్ణ, కాంగ్రెస్, గ్రామ నాయకులు కంబాలపల్లి కృష్ణ, కంబాలపల్లి యాదయ్య, కంబాలపల్లి నర్సింహ్మా, పోలిశెట్టి యాదయ్య, గంగయ్యగౌడ్, ఏదుల యాదయ్యగౌడ్, ఎర్రం నర్సింహ్మా, పంచాయతి కార్యదర్శి భానుశ్రీ, డీలర్ జంగమ్మ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తుల డేటా ఎంట్రీని పరిశీలించిన ఇంచార్జ్ కొంతం శ్రీనివాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 08) : ప్రజా పాలన కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో అధికారులు డేటాను ఎంట్రీ కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా సోమవారం రోజు బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థలో డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొంతం శ్రీనివాసులు డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధ్యమైనంత త్వరగా డేటా ఎంట్రీని పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.శరత్ చంద్ర, వి.వేణుగోపాల్ రెడ్డి, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు ఆన్లైన్ నమోదును ప్రత్యేక అధికారి పరిశీలన



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 08): ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను మహేశ్వరం నియోజకవర్గం ప్రత్యేక అధికారి రాజేశ్వర్ రెడ్డి మండల ఎంపీడీవో ఎన్. వెంకట్ రాములు, మండల తహసిల్దార్ కే. గోపాల్ లు కలిసి పరిశీలించారు. నమోదు సెంటర్ ను ప్రజా పరిషత్ కార్యాలయంలో నమోదు సెంటర్ ను సోమవారం తనిఖీ చేసి సూక్ష్మంగా పరిశీలన చేసి పారదర్శకంతో దరఖాస్తులను నమోదు చేయవలసిందిగా డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. అదేవిధంగా కార్యక్రమాన్ని వేగవంతం చేయవలసిందిగా ఆదేశించారు.

## సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 08): సంత్ సేవాలాల్ జయంతికి సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఫిబ్రవరి 15వ తారీఖున సెలవు దినంగా ప్రకటించాలని అన్ని జిల్లా కలెక్టర్లలో వినతిపత్రం అందించే కార్యక్రమంలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం రాథోడ్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీంలాల్ పవార్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ గారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బంజారా ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుక ఫిబ్రవరి 15వ తారీఖున సెలవు దినంగా ప్రకటించాలని, జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించుటకు ప్రభుత్వం 10 కోట్ల రూపాయలు వెంటనే మంజూరు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో బంజారాలను గౌరవించి మంత్రి పదవి వెంటనే కేటాయించాన్నారు.గిరిజన చట్టాలు అమలుకై ప్రత్యేక ఎస్టీ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని,రాష్ట్రంలో నూతనంగా ఏర్పాడ్డ గిరిజన గ్రామ పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని, తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాజు నాయక్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నేనావత్ దశరథ్ నాయక్, ధర్మ జాగరణ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దేవేందర్ మహారాజ్, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మణ్ నాయక్, సేవాలాల్ యువసేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నూన్సావత్ బలరాం నాయక్ పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

**-వివేకానంద కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆటల పోటీలు ప్రారంభం -చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 8) : స్వామి వివేకానంద అందరికి ఆదర్శప్రాయుడని సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం స్వామి వివేకానంద కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు ఆటలపోటీలను ప్రారంభించారు. ఈకార్యక్రమానికి చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.... దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహానీయుల అడుగుజాడల్లో నడిచి సమాజ అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. గెలుపొటములను విద్యార్థులు సమానంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు క్రీడలు ఆడటం వల్ల శారీర దృడత్వం పెంపొందుతుందన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి.జైపాల్‌రెడ్డి, డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



# వాడి వేడిగా మండల సర్వసభ సమావేశం

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

బషీరాబాద్ మేజర్ న్యూస్ ( జనవరి 08): బషీరాబాద్ మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కరుణ అజయ్ ప్రసాద్ మండల అధ్యక్షురాలు అనుమతితో ఎంపీడీవో రమేష్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏజెంట్ అంశాలను వివిధ శాఖల అధికారులు శాఖలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పలువురు సర్పంచులు గ్రామాల్లో ఉన్న సమస్యలపై ప్రశ్నించారు. వివిధ శాఖల అధికారులు స్పందిస్తూ రాబోయే రోజుల్లో అన్ని సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. మధ్యలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి కలుగచేసుకుని గ్రామాలలో విద్యుత్తు సమస్యలతో సతమతమవుతున్న గ్రామాలలో సమస్యలు లేకుండా చేయలని విద్యుత్ అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ. బషీరాబాద్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తమకు సహకరించారని అందరికీ ధన్యవాదాలు తెలిపారు మునుమందు మండలం అభివృద్ధి జరగాలంటే అన్ని శాఖల అధికారులు సర్పంచులు వార్డు సభ్యులు సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలు



అభివృద్ధి చేసుకోవాలని ఆమె తెలిపారు. మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యుత్ సమస్య లేకుండా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు అదేవిధంగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు గ్రామాలలో మంచినీటి కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 48 గంటల్లోపు రెండు గ్యారెంటీలు పూర్తి చేసినట్టు ఆయన తెలిపారు ప్రజాపాలన కార్యక్రమంలో బషీరాబాద్ మండల వ్యాప్తంగా ప్రజా పాలన దరఖాస్తులు 14,150 దరఖాస్తులు రావు వచ్చాయని అన్నారు పార్టీలకతీతంగా అభివృద్ధికి అందరూ సహకరించండి ఎన్నికల సమయంలో ఆ పార్టీ ఈ పార్టీ అని పేర్లు పెట్టుకున్నాం కానీ అభివృద్ధిలో అందరూ కలిసి నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా విద్య రంగంపై దృష్టి సాధించాలని విద్యాధికారులకు దిశా నిర్దేశం చేశారు. పదిలో ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏం అవసరం ఉన్నా తమ దృష్టికి తీసుకోవాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి గడపకు వెళ్లడం జరిగింది బషీరాబాద్ గ్రామం ని చూస్తే చాలా బాధేస్తుంది ఇప్పుడు ఆ పరిస్థితి లేదు ఇప్పుడు మనమే అధికారంలో ఉన్నము అన్ని అందరికీ న్యాయం చేద్దామని ఆయన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శాంతి భాయ్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ జడల అన్నపూర్ణ, స్థానిక సర్పంచ్ ప్రియాంక, ఎంపీడీవో రమేష్ , తహసిల్దార్ వెంకటస్వామి, వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదర్థాలను అరికట్టేందుకు చర్యలు

## ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 8): గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్నాటక సరిహద్దులో ఉన్న కొడంగల్ పరిసర ప్రాంతాల్లో గుట్టు చప్పుడు కాకుండా కొందరు వ్యాపారులు గంజాయి, మత్తు పదార్థాలను రవాణా, విక్రయాలకు పాల్పడుతుండటంతో పాఠశాల, కళాశాలల విద్యార్థులు, యువత తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో గతంలో మత్తు పదార్థాలు, గంజాయిని విక్రయిస్తూ పట్టుబడిన సంఘటనలు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు పటిష్ట నిఘా ఉంచి పట్టుబడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పరిగి ఇస్తే మాకు హాజరైన ముస్లిం సోదరులకు ఎంపీ రంజిత్ రెడ్డి పండ్లు, బిస్కట్లు వితరణ



ముస్లిం సోదరులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీ రంజిత్ రెడ్డి

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 08): పరిగి మున్సిపాలిటీ పరిధిలోని న్యామత్ నగర్‌లో గత రెండు, మూడు రోజులుగా సాగుతున్న ఇస్తేమా కార్యక్రమానికి హాజరైన ముస్లిం సోదరులకు చేవెళ్ళ ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి ఆసరాగా నిలిచారు. ఇస్లాం మత ఆవశ్యతను వివరించేందుకు జరిగే ఈ కార్యక్రమానికి వచ్చిన ముస్లిం పెద్దలు, యువకులకి పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి సుమారు 15 వేల పండ్లు, బిస్కట్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్... 100 వాహనాలు వారికి రవాణా వసతి కోసం సోమవారం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దువా అనంతరం ఆయన స్వయంగా ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, యువకులు ఎంపీ రంజిత్ రెడ్డి చేసిన సేవా కార్యక్రమాన్ని అభినందించారు.



ఇస్తేమా నుండీ తిరుగు ప్రయాణంలో ముస్లిం సోదరులకు వాటర్, పండ్లు, బాటిల్స్ పంపిణి చేస్తున్న ఎంపి రంజిత్ రెడ్డి

# ఆపరేషన్ ముస్కాన్లు 18 మంది బాల కార్మికులకు విముక్తి

## బాలల సంరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు వెంకటేష్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 08): అనాథ బాలబాలికల కోసం తల్లిదండ్రులు లేక కొందరు, ఇంటి నుంచి పారిపోయి వచ్చి కొందరు గమ్యం తెలియని అనాథ జీవితం గడుపుతుంటారు. ఇలాంటి వారిని రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో పబ్లిక్ ప్లేసుల్లో గుర్తించడానికి పోలీసు బృందాలు, బాలల బాధ్యతా సంస్థలు చేసే ఆపరేషన్ ముస్కాన్ బాలల సంరక్షణ కమిటీ అధ్యక్షులు వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం తాండూరు మండల పరిధిలోని పట్టణాలలో ఓటర్లలో పనిచేస్తున్న18ని గుర్తించి స్వాదీనం చేసుకున్న పిల్లను 24 గంటలలోపు ఆయా చైల్డ్ వెల్ఫేర్ కమిటీలకు అప్పగిస్తారు. చైల్డ్ వెల్ఫర్ కమిటీల ద్వారా దొరికిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తారు. సరైన చిరునామా దొరకని పిల్లలను షెల్టర్ హోంలలో ఉంచుతారు.రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో సంబంధిత విభాగాలైన షెల్టర్ హాలీంలు, స్వచ్ఛంద సంస్థలు, డి.సి.ఆర్.బి, చైల్డ్ హెల్ప్ లైన్, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్, జూవెనైల్ జస్టిస్ బోర్డ్, ఐ.సి.డి.ఎస్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు పూర్తిగా పాల్గొనడంతో పాటు తమ దగ్గర ఉన్న సమాచారాన్ని అందరికీ అందించి పిల్లలను గుర్తించేదుకు కృషిచేస్తారు.ఆపరేషన్ ముస్కాన్ ద్వారా గుర్తించిన వారి వివరాలను ట్రాక్ చైల్డ్ పోర్టల్‌లో పొదుపరుస్తారు. దొరికిన పిల్లల్లో ఎవరైనా వ్యసనాలకు గురైతే వారిని డి అడిక్షన్ కేంద్రాలకు పంపిస్తారు. ఈ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం సందర్భంగా హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలలో బాల కార్మికులు దొరికినట్లైతే ఆయా యజమానులపై బాల కార్మిక నిషేధ చట్టం, వెట్టిచాకిరి నిరోధక చట్టం తదితర చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేస్తారు.ఈ పిల్లల్లో ఎవరైనా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారు ఉంటే యజమానులపై ఎస్సీ, ఎస్టి అత్యాచార నిరోధక చట్టం కేసులు కూడా నమోదు చేస్తారు. ఈ కార్యక్రమం మొత్తం డిజిపి నేతృత్వంలో ఉండే స్పెషల్ జువనైల్ పోలీస్ యూనిట్ల పర్యవేక్షణలో అవుతుంది అందులో భాగంగా బాలల సంరక్షణ కమిటీ అధ్యక్షులు వెంకటేష్ ఐ సి డి ఎస్ సి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ సంతోష్ కుమార్, బాలల సంరక్షణ కమిటీ ప్రతినిధి సురేష్ కుమార్ లీగల్ అడ్వైజర్ నరేష్ కుమార్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బీమాలను సద్వినియోగం చేసుకోండి

- తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించండి
- తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరేందర్
- వికసిక్ భారత్ సంకల్ప్ యాత్ర ద్వారా ప్రజలకు అవగాహన



కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

కోట్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 08): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బార్వాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరేందర్ అన్నారు. సోమవారం కోట్ పల్లి మండల పరిధిలోని బార్వాద్, బార్వాద్ తండా లలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రమాద బీమా పథకాలు, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రొజెక్టర్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ నరేందర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండేందుకు కృషి చేసి



కేంద్ర ప్రభుత్వ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలని గోడపత్రికను విడుదల చేస్తున్న బ్యాంక్ సిబ్బంది

ఎవరు వేలిముద్రలు పెట్టకుండా తమ పేర్లను నేర్చుకోవాలని తెలిపారు. బ్యాంకులలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే తిరిగి కొత్త రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఖాతాలు ఉన్న ప్రతి ఒక్కరు ప్రమాద బీమాలు చేసుకుంటే కుటుంబానికి భరోసాగా ఉంటుందన్నారు. పీఎం జేజే బీవై కింద 432 రూపాయలు భీమా ద్వారా 18 నుండి 50 సంవత్సరాల మధ్యలో ప్రమాదం జరిగితే 2 లక్షల వరకు సాధారణ భీమా వర్తిస్తుందని, 20 రూపాయల బీమా చెల్లిస్తే పాముకాటు, కరెంటు షాక్, రోడ్డు ప్రమాదం, పిడుగుపాటుకు, 18 సం, నుండి 70 సంవత్సరాల మధ్య వారికి రెండు 2 లక్షల బీమా వర్తిస్తుందని తెలియజేశారు. 60 ఏళ్ల పైబడిన వారికి ఏపీవై ద్వారా అటల్ పెన్షన్ సదుపాయం కూడా బ్యాంకు ద్వారా పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, నాయకులు నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, వైద్య సిబ్బంది శ్రావణి, రవీందర్ రెడ్డి, ప్రభవతి, లక్ష్మి,ఈశ్వరమ్మ, బ్యాంకు సిబ్బంది వెంకట్ రెడ్డి, సంకల్ప్ యాత్ర యాత్ర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రేపు ఇప్పాయిపల్లిలో జరిగే పండుగల సాయన్న

# విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయండి

## ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 08): ఈ నెల 10వ తేదిన ఉదయం 11 గంటలకు కుల్కచర్ల మండలం ఇప్పాయిపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండుగల సాయన్న ముదిరాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ...

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విగ్రహధాత, అఖిల భారత ముదిరాజ్ మహసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ తో పాటుగా వివిధ పార్టీల ముఖ్య ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంఘ పెద్దలు తదితరులు హాజరు అవుతారని అన్నారు. పరిగి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి ముదిరాజ్ లు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రోడ్డు మరమ్మత్తులు చేయండి మున్సిపల్ చైర్మన్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి08):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రకుంట చౌరస్తాలో రోడ్డు గుంతల మయంగా మారిందనీ దాని కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయనీ జల్ పల్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా బిన్ అహ్మద్ సాది అన్నారు.గుంతల మయంగా మారిన రోడ్డు మరమ్మతులు చేయాలని సోమవారం నేషనల్ హైవే ఆర్ అండ్ బి ఈ ధర్మారెడ్డికి, చైర్మన్ అబ్దుల్లా సాది వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ నుండి శ్రీశైలం హైవే అయినా ఎర్రకుంట రోడ్డు మరమ్మత్తులు చేయాలని అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశామన్నారు. రోడ్ల మరమ్మత్తులు చేయలేని కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని,ఇటీవలే ఎర్రగుంట చౌరస్తాలో రోడ్లు సరిగా లేని కారణంగా ఓ నిండు ప్రాణం బలి అయిందని గుర్తు చేశారు.స్పందించిన ధర్మారెడ్డి వెంటనే ఎర్రకుంట చౌరస్తా రోడ్డు మరమ్మత్తులు చేస్తామని త్వరలో రోడ్డు వెడల్పు పనులు కూడా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారనీ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అహ్మద్ బిన్ అబ్దుల్ అజీజ్, కౌన్సిలర్లు హసన్ షా, మహమ్మద్ అసద్, హమద్ జైది తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు అండగా నిలుస్తున్న మనీష్‌గౌడ్ అయ్యప్ప స్వామి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 08) : ప్రార్థించే చేతుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే పదానికి నిర్వచనంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ ప్రాంతానికి చెందిన మనీష్‌గౌడ్ అయ్యప్ప స్వామి నిలుస్తున్నాడు. అనాధ పిల్లలకు ఆర్థిక సాయంతో పాటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనీష్‌గౌడ్ అయ్యప్ప స్వామి మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన తర్వాత ఆ స్వామి చూపిన దారిలో నడవాలని అనిపించిందని వెల్లడించారు. ఇదే మంచి సమయంగా భావించి సమాజంలో ఉన్న అణగారిన ప్రజలకు తనకు చేతనైనంత ఏదో ఓ సహాయం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని వెల్లడించారు. ఇంతటితో ఆగకుండా తను సంపాదించిన సంపాదనలో కొంత భాగాన్ని అనాధ పిల్లలకు అనాధ వృద్ధులకు అందిస్తానని వెల్లడించారు.

## గృహ నిర్మాణానికి రూ. 20వేలు ఆర్థిక సాయం అందజేత

### వీఆర్‌వన్ సంస్థ చైర్మెన్ వెంకటేశ్వర్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 08) : మండలంలోని జాపాల గ్రామానికి చెందిన నిరుపేద మహిళ అన్నారం సంతోష గృహ నిర్మాణం కొరకు వీఆర్‌వన్ సంస్థ చైర్మెన్ వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం రూ. 20 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడంలో వీఆర్‌వన్ సంస్థ ముందుంటుందని, మండలంలోని పలు గ్రామాలోని నిరుపేదలకు తమ సంస్థ ద్వారా సాయాన్ని అందజేసినట్లు తెలిపారు. గత నెలలో కంటి పరీక్షలు చేయించిన వారికి కంటి అద్దాలను కూడా అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నహీదా రహూఫ్, ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ మల్లప్ప, వీఆర్‌వన్ సంస్థ సభ్యులు అశ్వల బాల్‌రాజ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చెట్లగుట్టతాండలో వైభవంగా అయోధ్య రామమందిర అక్షింతల ఊరేగింపు

### రామభక్తులు,నాయక్‌యూత్ సభ్యులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు పెద్దయ్యయాదవ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 08): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చెట్లగుట్టతాండలో సోమవారం అయోధ్య రామజన్మభూమి తీర్థ క్షేత్రట్రస్ట్ ద్వారా అందిన అక్షింతల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక రామభక్తులు, నాయక్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా తాండవాసులు, రామభక్తులు స్వామివారి అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తాండలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ 5 శతాబ్దాల అనంతరం అయోధ్యలో రామమందిర నిర్మాణం జరుగడం ఆనందకరమని, ఈనెల 22న జరిగే స్వామివారి ప్రతిష్టాపనోత్సవాలకు రామభక్తులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపల్లి మాజీ సర్పంచ్ చందునాయక్, రామభక్తులు, స్థానిక నాయకులు, నాయక్ యూత్ అసోసియేషన్ సభ్యులు తుల్చనాయక్, శత్రు నాయక్, తుక్య నాయక్, వాలియా నాయక్, రమేష్ నాయక్, పత్యనాయక్ బాలు నాయక్, శ్రీను నాయక్, జైపాల్ నాయక్, యం.శ్రీను, నరేష్, బి.శ్రీను, ఎన్.శ్రీను, రాకేష్, పవన్, గోకుల్, కల్యాణ్, బద్యనాయక్, జాన్యనాయక్, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిమల్కాపూర్ పూల మార్కెట్‌లో రైతుల ఇబ్బందులను పరిష్కరించాలి

### చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్



మొయినాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ లోని గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్ పూల మార్కెట్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామేన బీమ్ భరత్ అన్నారు సోమవారం ఆయన చేవెళ్ల మొయినాబాద్ మండలాల సర్పంచులు ఎంపిటిసి లతో కలిసి గుడిమల్కాపూర్ లోని కూరగాయల పూల మార్కెట్ను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిమల్కాపూర్ లోని కూరగాయల పూల మార్కెట్ కు చేవెళ్ల నియోజకవర్గం నుండే కూరగాయలు పువ్వులు అత్యధికంగా దిగుమతి అవుతాయని ఆయన అన్నారు మార్కెట్లలో రైతులకు సరియైన సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా పూల మార్కెట్లో జర్బర అమ్మే పువ్వులు రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు అక్కడ ఉన్న డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించి అక్కడ సిసి రోడ్డు వేస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుందని మార్కెట్ అధికారులను వారు కోరారు కూరగాయ మార్కెట్లోనూ రాత్రపూట కరెంటు సౌకర్యాలు సరిగా లేవని ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన మార్కెట్ అధికారులను కోరారు మార్కెట్లో రైతులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని రైతులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని గుడిమల్కాపూర్ పోలీసులను వారు కోరారు

# మున్సిపల్ చైర్మన్‌పై అవశ్వాసం పెట్టాలని జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి



ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ (జనవరి 8): ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో చైర్మన్ అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి అవిశ్వాసం పెట్టాలని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్లు సోమవారం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు గత రెండున్నర ఇళ్ల కాలం నుండి ఒంటెద్దు పోగడతో ప్రయాణిస్తూ మున్సిపల్ నిధులన్నీ అవినీతి అక్రమాలకు పాల్పడిన కారణంగా ఈమెపై అవిశ్వాసం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడమే గాక కౌన్సిలర్ల తో సమన్వయం లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరించి అభివృాఎద్ధి నిరోధకులే గాక ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం కై 15 మంది బీఆర్ఎస్ ఇద్దరు బిజెపి కౌన్సిలర్లతో 17 మంది కౌన్సిలర్లు ఉంటారు కావున మున్సిపల్ కౌన్సిలర్లలో పూర్తి మెజార్టీ ఉన్నది కావున ఈమెపై అవిశ్వాసం పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు భర్తకి జగన్, జేర్కోని బాలరాజ్, ముత్యాల భాస్కర్, నాయిని సత్యనారాయణ యాచారం సుజాత రవీందర్, మంద సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ప్రజలే కార్యకర్తలు

### ▶▶ ప్రతి పేదవాడు అభివృద్ధి చెందాలి ▶▶ ప్రజలందరూ సద్వినియం చేసుకోవాలి ▶▶ ఎంపీపీ కొప్పు సుకన్య భాష..





యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 08): వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యసాధనలో ప్రజలే కార్యకర్తలని అర్హత ఉన్న ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ది పొందాలని ఈ యాత్రను ప్రారంభించినట్లు యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష తెలిపారు. సోమవారం అనంతరం మండలంలోని గునుగల్. నంది వనపర్తి. మంతన్ గౌరెల్లి. మాల్. యాచారం. సింగారం గ్రామాలలో భారత్ సంకల్ప యాత్ర కొనసాగింది. వివక్షత లేకుండా సబ్ కా సాత్..సబ్ కా వికాస్ అనే నినాదంతో 2047 సంవత్సరం వరకు భారత్ బాగా అభివృాఎద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ఈ యాత్రను నిర్వహించారు. ప్రతి పేదవాడి అభివృాఎద్ధికి అన్ని సంక్షేమ పథకాలు అందించే ఉద్దేశంతో వివిధ పథకాలను కేంద్ర ప్రభుత్వం కృాఎషి చేస్తుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి ఆయ్మ్మాన్ భారత్. ప్రధానమంత్రి యోజన. ఆరోగ్య.మహేష్ భారత్. ఉజ్వల ఆవాస్. ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుళ్ళ వీరేంద్ర గౌడ్. కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు బోసు పల్లి ప్రతాప్. కిసాన్ మోర్చ్ష ప్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య. గొల్లపల్లి జంగయ్య. తాండ్ర రవీందర్. మాజీ సర్పంచ్ విజయ్ కుమార్. సర్పంచులు ఇంద్ర శ్రీనివాస్. పల్లవు నరేష్. కంబాలపల్లి ఉదయశ్రీ. విజయలక్ష్మి కిషన్. శ్రీధర్ రెడ్డి. పడకంటి కవిత శేఖర్ గౌడ్. ఉప సర్పంచులు. భీమ్ యాదవ్. వ్యవసాయ మండల అధికారి సందీప్ కుమార్ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ధరకాస్తులలో ఎలాంటి తప్పులు ఉండకూడదు

- దరకాస్తులు ఈ నెల17లోపు నమోదు చేయాలి
- అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య





కార్యాలయాలలో కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహిస్తున్న డాటా ఎంట్రీ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( జనవరి 08)ః ప్రజా పాలన దరకాస్తులు ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా వెబ్సైట్ లో నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అన్నారు.సోమవారం అభయ హస్తం ప్రజాపాలనలో భాగంగా డిసెంబర్ 28 నుండి ఈ నెల 6 వరకు ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఈ నెల 17లోగా, వెబ్ సైట్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. మేడ్చల్ నియోజకవర్గంలోని జవహర్ నగర్, ఘట్కేసర్, దమ్మాయి గూడా మున్సిపల్

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ శనివారం నాటికి పూర్తి అయిన సందర్భంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్లోడ్ చేయాలన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు ప్రక్రియను ఈ నెల 17వ, తేదీ వరకు పూర్తి చేసేలా చూడాలన్నారు. ఎంట్రీ చేసిన దరఖాస్తులు గల్లంతు కాకుండా పూర్తి బాధ్యతతో భద్రపరచాలన్నారు. దరఖాస్తులలో ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే దరఖాస్తుదారునికి ఫోన్ చేసి వివరాలను సేకరించాలని కూడా సూచించారు. ఫోను, రేషన్ కార్డు, ఆధార్ కార్డు నెంబర్లు పక్కగా నమోదు చేయాలని, రోజుకు రెండు షిఫ్టులలో పగలు రాత్రి పనిచేసి వేగవంతంగా పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సూచించారు.. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్లు , సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# సిఈఐఆర్ యాప్‌తో మొబైల్ ఫోన్ రికవరీ

- బాధితుడికి అందజేసిన దోమ ఎస్ఐ రవిగౌడ్



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 08)ః దొంగిలించబడ్డ మొబైల్ ఫోన్ను సిఈఐఆర్(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) యాప్ ద్వారా రికవరీ చేసుకొని బాధితుడికి అందజేసినట్లు ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు. దోమ మండల పరిధిలోని బాస్ పల్లి గ్రామానికి చెందిన కుందేల రామకృష్ణ అనే వ్యక్తి గత సంవత్సరం అక్టోబర్ 25వ తేదిన గ్రామంలో జరుగుతున్న దుర్గామాత నిమజ్జన వేడుకల్లో గుర్తు తెలియని వ్యక్తులు మొబైలు ఫోన్ దొంగిలించారు. దీంతో దొంగించిన విషయం గుర్తించిన అతను వెంటనే పోలిస్ స్టేషన్ వెళ్లి పోలిసులకు ఫిర్యాదు చేశారు. కేసు రిజిస్టర్ చేసుకున్న పోలీసులు.. సిఈఐఆర్ యాప్ ద్వారా మొబైల్ ఫోన్ కు సంబంధించి వివరాలను నమోదు చేసి బ్లాక్ చేశారు. ఈ మేరకు శనివారం మొబైల్ఫోన్ వినియోగిస్తున్న వ్యక్తిని పోలిసులు గుర్తించారు. అతని వద్ద ఉన్న సెల్ ఫోన్ నెంబర్ ఆధారంగా అతని వివరాలను సేకరించి దొంగిలించిబడ్డ మొబైల్ఫోన్ను స్వాదీనం చేసుకున్నారు. వెంటనే మొబైల్ఫోన్ పోగోట్టుకున్న బాధితుడికి సమాచారం అందించి వారికీ అందజేశారు. దొంగల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని దోమ ఎస్ఐ రవిగౌడ్ సూచించారు.

# నాగులపల్లిలో మైసమ్మ తల్లికి బోనాలు



అమ్మవారికి బోనమెత్తిన గ్రామస్తులు

పెద్దేముల్, మేజర్ న్యూస్ (జనవరి 08)ః అమ్మ మా ఊరు వాడ చల్లగా చూడాలంటూ మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో మైసమ్మ దేవతకు నైవేద్యం సమర్పించారు. సోమవారం మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో గ్రామ దేవత ఊరడమ్మ జాతర ఉత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్తుల ఆధ్వర్యంలోగ్రామంలో కొలువుదీరిన మైసమ్మ దేవతకు మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించి, మైసమ్మ గుడి చుట్టూ ప్రదర్శనలు చేసి బోనాలతో నైవేద్యం సమర్పించారు. మా ఊరు వాడ, పిల్లా పాపలను చల్లగా చూడాలంటూ ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామానికి పాడిపంట బాగుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నారపల్లి 15వ వార్డు పరిధిలో అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ



అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 08) : పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి 15వ వార్డు పరిధలోని బాబానగర్, సదాశివ నగర్ కాలనీ, టీచర్స్ కాలనీ, హరివిల్లు హోమ్స్, గణేష్ నగర్ కాలనీ, బృందావనం లైబ్రరీ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్బవతి నర్సింహా, స్థానిక కౌన్సిలర్ అబ్బవతి సరిత స్వామిల ఆధ్వర్యంలో సోమవారం మేళ తాళాలతో అయోధ్య రామయ్య అక్షింతలు ఊరేగింపుగా ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మిసాల సురేష్, నగేష్, వీరభద్రుడు, శ్రీహరి, పరుశరాం, మధుకర్, చంద్రశేఖర్, సాయి కుమార్, అబ్బవతి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి రామజన్మభూమి ఆక్షింతల వితరణ కార్యక్రమం

పాల్గొన్న సర్పంచ్ పాపిరెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 08)ః శ్రీరామ జన్మభూమి అక్షింతల వితరణ కార్యక్రమం నా చేతుల మీదుగా జరగడం పూర్వజన్మల సుకృతం అని సర్పంచి పాపి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీరామచంద్ర మూర్తి అక్షింతల వితరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కులాలకు మతాలకు అతీతంగా గడపగడపకు హిందూ బంధువులందరికీ శ్రీరామచంద్రమూర్తి అక్షింతల అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, రామస్వామి, సంతోష్, శివశంకర్, పోచయ్య, భూపాల్, శివకుమార్, అజయ్, ప్రభాకర్, రాజు, గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పకడ్బందీగా నమోదు చేయాలి

మండల ప్రత్యేక అధికారి సరళకుమారి



నమోదు ప్రక్రియని పరిశీలిస్తున్న సరళ కుమారి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 08)ః ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులు ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి సరళకుమారి తెలిపారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజాపాలన దరఖాస్తులు ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ఇస్మాయిల్‌ఖాన్ గూడలో ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలు



అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 08) :

పోచారం మున్సిపాలిటీ పరిధి ఇస్మాయిల్‌ఖాన్ గూడలో మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ బాలేష్ ఆధ్వర్యంలో సోమవారం మేళ తాళాలతో ఊరేగింపుగా అయోధ్య రామయ్య అక్షింతలు ఇంటింటికి పింపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్ధానిక కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్, నాయకులు అచ్చిని నర్సింహా, ఇటికాల కృష్ణారెడ్డి, సిహెచ్ అంజయ్య గౌడ్, సిహెచ్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ జన్మదిన వేడుకలు



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 08)ః బషీరాబాద్ మండల ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు వివిధ శాఖ అధికారులు సర్పంచులు ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు కుల సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి చాంబర్లో జడ్పిటిసి సతీమణి కొరివిచేడు సర్పంచ్ శోభ రాణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

# సూరారంలో అక్రమ నిర్మాణాలను కూల్చి వెయ్యండి

- సిపిఐ నాయకుల వినతి
- జిల్లా కలెక్టర్ కలెక్టర్ గౌతంకు వినతి



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 08): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం డివిజన్ సర్వే నెంబర్: 329, 326, 342, 307లలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయ్యాలని సిపిఐ నాయకులు జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిపిఐ నాయకులు జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మీడియాకు వివరాలు వెల్లడిస్తూ, గాజులరామారం డివిజన్లో గత నెల కొన్ని అక్రమ నిర్మాణాలు కూల్చివేశారని, అయితే కొన్ని సర్వే నంబర్లలో కొన్నింటిని మాత్రమే కూల్చివేసి, మిగతావాటిని అలాగే ఉంచారని, పూర్తి స్థాయిలో కూల్చాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా సర్వే నెంబర్: 329 లో వెలిసిన ఒక్క అక్రమ నిర్మాణం కూడా కూల్చకపోవడం పట్ల అధికారులపై అనుమానాలను వ్యక్తం చేశారు. అన్ని సర్వే నంబర్లలో వెలిసిన అన్ని నిర్మాణాలను ఎటువంటి పక్షపాతం లేకుండా వెంటనే కూల్చివేయ్యాలని సిపిఐ నాయకులు కోరారు. ఇంకా ఆలస్యం చేస్తే మరింత మంది ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందన్నారు. అలాగే,సర్వే నెంబర్: 307 మిథిలా నగర్లో కొత్తగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వారిపై మండల రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని వారు విమర్శించారు. అదేవిధంగా, సర్వే నెంబర్: 12 ను - సర్వే నంబర్: 445 గా చూపి గతంలో రెవెన్యూ అధికారులు పాతిన బోర్డును తొలగించారని, ఈ విషయం పై ఆర్.డి. ఓ, ఎమ్ఆర్ఓ లు చెప్పినప్పటికీ చర్యలు తీసుకోవటం లేదన్నారు.గాజులరామారం హెక్టిత్ ఎనక్లేవ్ లో ప్రైవేట్ భూమికి అనుకోని ఉన్న ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేపించి, అమ్మడం దారుణమని దానికి బాధ్యులైన అధికారుల పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.బంధం చెరువు, కొత్త చెరువు, పరికి చెరువులు కూడా అన్యాక్రాంతం అవుతుందని వాటిపై ఇప్పటికైనా ప్రభుత దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ భూములను కాపాడి ప్రజల ఉపయోగం వినియోగించాలని సి.పి.ఐ నాయకులు జిల్లా కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించున వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్, బాచుపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు ఇమామ్, ప్రభాకర్ ఉన్నారు.

## పోలీసుల అధుపులో విగ్రహ ధ్వంస అనుమానితులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 08): మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామంలో ఈనెల 6న అర్ధరాత్రి చోటుచేసుకున్న సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహ ధ్వంసం విషయంలో నలుగురు అనుమానితులను అధుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు మాడ్గుల సి.ఐ రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. విగ్రహ ధ్వంసంకు సంబంధించి గౌడ సంఘం నాయకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, విచారణ తదుపరి పూర్తివివరాలు వెల్లడించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈమేరకు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహ ధ్వంసం కేసులో పురోగతి గురించి సోమవారం సాయంత్రం మేజర్‌న్యూస్ ఫోన్‌ద్వారా వివరణ కోరగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్‌గౌడ్ పై విధంగా స్పందించారు.



హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు.శ్రీరామ కాలనీలో డ్రైనేజీ సమస్యతో కాలనీ ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాం. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించలేదు.ప్రధాన రహదారి అయిన శ్రీరామ కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కరించడం హర్షనీయం. డ్రైనేజీ సమస్య పరిష్కరించిన మున్సిపల్ అధికారులకు, స్థానిక కౌన్సిలర్ కు ధన్యవాదాలు.శ్రీరామ కాలనీ నుండి మధుబన్, పద్మశాలి పురం, లక్ష్మీగూడ వెళ్లే మార్గం సుఖాంతం కానుందని హర్షం వ్యక్తం చేశారు.

# తాండూరు ప్రాంతంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఉంటున్నారు

- బెదిరింపులు దౌర్జన్యాలు తగ్గిపోయాయి
- ప్రభుత్వంపై విమర్శలు చేయడం ప్రతిపక్షాలకు ఫ్యాషన్‌గా మారింది
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



మీడియతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్‌న్యూస్ (జనవరి 08): తాండూరు ప్రాంతంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఉంటున్నారని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో గల ప్రజా భవన్‌లో సోమవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో సమావేశం జరిపి మీడియాతో మాట్లాడారు. తాండూరు ప్రాంతంలో ఇంత వరకు బెదిరింపులు, దౌర్జన్యాలు సాగినాయని, ఇప్పుడు వాటికి ఫులిస్టాప్ పెట్టామని తెలిపారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని వాటికి ఇక స్వస్తి పలకాలని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపనున్న ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజల నుండి పెద్ద ఎత్తున ధరఖాస్తులు వచ్చాయని, ఈ ధరఖాస్తు విషయంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

తాండూరు ఔటర్ రింగ్ రోడ్డు సమస్య తమ దృష్టికి రాలేదని ఏదైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరిస్తామని ఆయన అన్నారు. గత పాలకులు అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితం అయ్యిందని ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉండదన్నారు. తాండూరులో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని కొందరు ప్రచారం చేయడం అవాస్తవమని తాండూరు ప్రాంతం ప్రజలకు ఇక నుండి ఎంతో అభివృద్ధి జరుగుతుందని ఆయన వెల్లడించారు. కొందరు బోగస్ ప్రొసిడింగ్‌లు తెచ్చి ప్రజలను మభ్యపెట్టారని ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉండదని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, వివిధ శాఖల అధికారులతో పాటు, యాలాల్ సొసైటీ ఛైర్మన్ సురేందర్ రెడ్డి, బషిరాబాద్ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని పరిశీలించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కే.శశాంక్



డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న కలెక్టర్ తదితరులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 08): ప్రజా పాలన కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కే.శశాంక్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రతిమ సింగ్‌లు బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థలో జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అవసరమగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.శరత్ చంద్ర, వి.వేణుగోపాల్ రెడ్డి మేనేజర్, సూపర్ వైజర్ , ఆఫీసర్స్, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులను ప్రారంభించిన కౌన్సిలర్

- సూర్య కథనానికి స్పందన
- డ్రైనేజీ సమస్య తీరునా అనే కథనానికి స్పందన


సూర్య
శ్రీరామ కాలనీలో
డ్రైనేజీ సమస్య తీరునా



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ పల్లపు శంకర్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి08):సూర్య కథనానికి స్పందన....గత నెలలో ప్రచారమైన శ్రీరామ కాలనీలో (డ్రైనేజీ సమస్య తీరునా) అనే కథనానికి అధికారులు స్పందించి ఎట్టకేలకి డ్రైనేజీ పనులు ప్రారంభించారు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 19వ వార్డులో గత కొన్ని నెలలుగా డ్రైనేజీ లీకేజీ కారణంగా కాలనీ ప్రజలు, ప్రయాణికులు,విద్యార్థులు స్థానిక వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సూర్య పత్రికలో పలుమార్లు డ్రైనేజీ సమస్య గురించి ప్రచారాలు రావడంతో ఎట్టకేలకి సోమవారం నాడు 19వ వార్డ్ కౌన్సిలర్ పల్లపు శంకర్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు.శ్రీరామ కాలనీ ధనలక్ష్మి కిరాణా షాప్ నుండి మొదలుకొని సుమారు 200 మీటర్ల పొడవు నారాయణ స్కూల్,ఎర్రకుంట చెరువు వరకు 16లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీ 19వ వార్డులో ప్రధాన రహదారి అయిన శ్రీరామ కాలనీలో గత సంవత్సరం నుండి డ్రైనేజీ సమస్యతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు.కొన్ని అనివార్య కారణాలవల్ల సమస్య పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని ఈరోజుతో ఆ సమస్య తీరనుంద న్నారు. డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ ప్రజలకు శాశ్వత పరిష్కారం లభించనుందన్నారు.మొత్తం 40 లక్షల హెచ్ఎండిఏ నిధులు మంజూరు కాగా అందులో భాగంగా ముందుగా ప్రధాన సమస్యగా డ్రైనేజీ పనులను ప్రారంభించామన్నారు.మిగతా 24 లక్షలతో ఎస్ బి ఐ బ్యాంక్ ఎదురు వీధిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయని కౌన్సిలర్ తెలియజేశారు.ఈ డ్రైనేజీ సమస్య పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏం బుచ్చిరెడ్డి, బి లక్ష్మణ్,శంకర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

★ కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవికిషన్




విద్యార్థులను అభినందిస్తున్న దేవీ కిషన్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 08): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవికిషన్ అన్నారు. ఆదివారం కులకచర్ల వివేకానంద కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 17 కబడ్డీ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రేణుక, ప్రియాంక, అంజలి లు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో వారిని దేవికిషన్ , ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ
- ఈ సారి ప్రజావాణి 193 ఫిర్యాదులు



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా అధికారులు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( జనవరి 08)ః ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గౌతం వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ గౌతం ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 193 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేంద్ర రెడ్డి, డి.ఆర్.వో హరి ప్రియ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఈఐఆర్ యాప్‌తో మొబైల్ ఫోన్ రికవరీ

### బాధితుడికి అందజేసిన దోమ ఎస్ఐ రవిగౌడ్



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 08)ః దొంగిలించబడ్డ మొబైల్ ఫోన్ను సిఈఐఆర్(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) యాప్ ద్వారా రికవరీ చేసుకొని బాధితుడికి అందజేసినట్లు ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు. దోమ మండల పరిధిలోని బాస్ పల్లి గ్రామానికి చెందిన కుందేల రామకృష్ణ అనే వ్యక్తి గత సంవత్సరం అక్టోబర్ 25వ తేదిన గ్రామంలో జరుగుతున్న దుర్గామాత నిమజ్జన వేడుకల్లో గుర్తు తెలియని వ్యక్తులు మొబైలు ఫోన్ దొంగిలించారు. దీంతో దొంగించిన విషయం గుర్తించిన అతను వెంటనే పోలిస్ స్టేషన్ వెళ్లి పోలిసులకు ఫిర్యాదు చేశారు. కేసు రిజిస్టర్ చేసుకున్న పోలీసులు.. సిఈఐఆర్ యాప్ ద్వారా మొబైల్ ఫోన్ కు సంబంధించి వివరాలను నమోదు చేసి బ్లాక్ చేశారు. ఈ మేరకు శనివారం మొబైల్ఫోన్ వినియోగిస్తున్న వ్యక్తిని పోలిసులు గుర్తించారు. అతని వద్ద ఉన్న సెల్ ఫోన్ నెంబర్ ఆధారంగా అతని వివరాలను సేకరించి దొంగిలించిబడ్డ మొబైల్ఫోన్ను స్వాదీనం చేసుకున్నారు. వెంటనే మొబైల్ఫోన్ పోగోట్టుకున్న బాధితుడికి సమాచారం అందించి వారికీ అందజేశారు. దొంగల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని దోమ ఎస్ఐ రవిగౌడ్ సూచించారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు దరఖాస్తుల ఆహ్వానం

★ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవీందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 08)ః

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో స్వయం ఉపాధి కోసంఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పి. రవీందర్ అన్నారు. ఇందుకు ముందుకు వచ్చే వారికి 35 శాతం రాయితీలో రుణాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం ఆయన ఈ మేరకు పత్రికలకు వివరాలు వెల్లడిస్తూ, జిల్లాలోని రైతులు, మహిళలు, నిరుదోగ్య యువత, స్వయం సహాయ సంఘాల సభ్యులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, సూక్ష్మ ఆహార పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ యువత ఈ స్కీమ్ ను సద్వినియోగం చేసుకావాలని కోరారు. తద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, కరెంట్ బిల్లు లను, యూనిట్ వివరాలతో వెబ్ సైట్ జ్టిఇః//ఇఝఞ ఝ్భ.ఝౌజఇజీ.జౌ౧.జీ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తుదారు వయస్సు 18 నుంచి 55 ఏళ్ల మధ్య ఉండాలని, గతంలో ఏదైనా ప్రభుత్వ పథకం నుండి సారుప్య ప్రయోజనం పొంది ఉండకూడదనీ, ప్రాజెక్ట్ వ్యయంలో 35 శాతం వరకు ఋణ అనుసంధాన రాయితీ (గరిష్ట రాయితీ పరిమితి రూ. 10 లక్షలు) ఉంటుందన్నారు. లబ్ధిదారుల వాటా కనీసం పది శాతం, మిగిలినది బాంక్ నుండి రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇతర వివరాలు సందేహలకు జిల్లా ఆహార శుద్ధి పరిశ్రమల డి.ఆర్.పి. అమర్ సింగ్, ఫోన్. నెం: 9493438347 కు సంప్రదించవచ్చన్నారు.

## ఇఎస్ఐ డిస్పెన్సరీ పునః ప్రారంభం

### చొరవ తీసుకున్న డిఎం హెచ్ఓ డా.రఘు నాథ స్వామి



షామిర్ పేట్, మేజర్ న్యూస్ (జనవరి 08)ః అద్దె చెల్లించక పోవటం మూలంగా శామీర్ పేట లో గత కొంత కాలంగా మూత పడిన ఇ.ఎస్.ఐ డిస్పెన్సరీని ఇంటి యజమాని తాళం వేశాడు.ఇట్టి విషయంలో మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా: రఘునాథ స్వామి చొరవ తీసుకొని మళ్ళీ ఇఎస్ఐ డిస్పెన్సరీ ని పునః ప్రారంభిచేందుకు ఆయన చేసిన కృషి పలించి తిరిగి తెరిపించేందుకు కృషి చేశారు.అందుకు వారికి పలువురు ధన్యవాదాలు తెలిపారు.



## దశల వారిగా మున్సిపల్ అభివృద్ధి

### చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 08)ః దశల వారీగా మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు సింహపురి కాలనీలో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు చైర్మన్ చంద్రారెడ్డి వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్ తో కలసి తో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ లోని అన్ని వార్డులకు సమ ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దివ్య దయాకర్,కాలనీ అసోసియేషన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యాను సన్మానించిన కురుమ సంఘం నేతలు



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 8): ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన బీర్ల ఐలయ్యాను తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన కురుమ సంఘం వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.నాగప్ప తదితరులు ఎమ్మెల్యేను శాలువాలు, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కురుమ సంఘం, గొర్రెల కాపరుల సమస్యల గురించి ఎమ్మెల్యేకు వివరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### కొడంగల్ ఎస్సై భరత్‌రెడ్డి




కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ ( జనవరి 8): సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొడంగల్ ఎస్సై భరత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇటీవలే నిర్వహించిన ప్రజాపాలన సదస్సుల్లో ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్యారంటీల పేరుతో మోసాలు జరిగేందుకు అవకాశం ఉందంటూ సైబర్ క్రైమ్ పోలీసుల సూచనల మేరకు...ప్రభుత్వం నుంచి దరఖాస్తుదారులకు ఎలాంటి ఓటీపీలు రావని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ అడిగితే చెప్పొద్దు అన్నారు. సీజన్‌ను బట్టి సైబర్ మోసగాళ్లు కొత్త, కొత్త మోసాలకు తెర లేపుతుంటారన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి



స్పీకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 08)ః సేవలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని మోమిన్ పేట్ మండల గోర్ సేన అధ్యక్షుడు నవీన్ రాథోడ్ అన్నారు. సోమవారం వికారాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కు మండల గోర్ సేన సంఘం తరపున సేవాలాల్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 40 నుండి 50 లక్షలు జనాభా కలిగి ఉన్న గోరు బంజారా ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విష్ణు నాయక్, నరేందర్ చౌహన్, రాథోడ్, రాజు నాయక్, ధోని నాయక్, సతీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్‌లో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభానికి మోక్షమెన్నటికో..!

▶▶ విజయ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘ నిధులు రూ.46లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ పూర్తి ▶▶ నిర్మాణం పూర్తయి యేడాది గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని వైనం ▶▶ పట్టించుకునే వారు కరువై చెత్తా చెదారంతో కళావిహీనంగా మారుతున్న షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణ ▶▶ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు అధికారులు వెంటనే స్పందించి షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించాలని స్థానికులు, ప్రజాప్రతినిధుల డిమాండ్



షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికై విజయ డైరీ ఎం.డికి వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి ( ఫైల్ ఫోటొ)



నిర్మాణం పూర్తయి యేడాది గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని షాపింగ్ కాంప్లెక్స్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 08): దేవుడు కరుణించినా.. పూజారి కనికరించలేదన్న చందంగా సంబంధిత అధికారుల ఉదాసీనత, పట్టింపులేని వైఖరితో లక్షల రూపాయల నిధులు వెచ్చించి కడ్తాల్ మండల కేంద్రంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ యేడాది గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోవడం లేదు. షాపింగ్ కాంప్లెక్స్ వినియోగంలోకి రాకపోవడంతో చిరువ్యాపారులు, నిరుద్యోగులు అనేకమంది స్థానిక జాతీయ రహదారి పక్కన, కాలనీ రోడ్ల పక్కన మెకానిక్, వర్తక, వాణిజ్యకేంద్రాలు నిర్వహిస్తున్నారు. వివరాల్లోకి వెళితే కడ్తాల్ మండల కేంద్రంలో హైద్రాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారి పక్కన స్థానిక చిరువ్యాపారులు, ప్రజల ప్రయోజనార్థం తెలంగాణ రాష్ట్ర విజయ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో 46లక్షల రూపాయలు వెచ్చించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారు. ఈ నిర్మాణం అన్ని హంగులతో పూర్తయి యేడాది గడుస్తున్నా నేటికి ప్రారంభానికి నోచుకోకపోవడంపై స్థానికులు, ప్రజాప్రతినిధులు విచారం వ్యక్తం చేస్తున్నారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్వాహణ గురించి పట్టించుకునేవారు కరువై జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న కాంప్లెక్స్ ఆవరణ చెత్తా చెదారంతో నిండి కళావిహీనంగా మారింది. కాగా మండల కేంద్రంలో చిరువ్యాపారులు, ప్రజల ప్రయోజనార్థం స్థానిక పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో జాతీయ రహదారిని అనుసరించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని అప్పట్లో పాలశీతలీకరణ కేంద్రాన్ని సందర్శించిన విజయడైరీ మేనెజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావుకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈమేరకు స్పందించిన అధికారులు మండల కేంద్రంలో 46లక్షల రూపాయల వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తిచేసినప్పటికి ప్రారంభానికి మాత్రం నోచుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### షాపింగ్ కాంప్లెక్స్‌ను వెంటనే ప్రారంభించేలా అధికారులు చొరవచూపాలి



**గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, సర్పంచ్ - కడ్తాల్**

కడ్తాల్ మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో చిరువ్యాపారులు, నిరుద్యోగులు, వర్తక, వాణిజ్య కేంద్రాల నిర్వాహకుల ప్రయోజనార్థం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని గతంలో రాష్ట్ర విజయ డైరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావును కలిసి విన్నవించడం జరిగింది. అప్పటి కల్వకుర్తి శాసనసభ్యులు గుర్కా జైపాల్‌యాదవ్ సహకారంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరుచేయడంతో అన్ని హంగులతో నిర్మాణం సైతం పూర్తయి యేడాది గడుస్తున్నది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కడ్తాల్‌లో నిర్మాణం పూర్తయిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించాలి.

### షాపింగ్ కాంప్లెక్స్‌ను తక్షణమే ప్రారంభించేలా అధికారులపై ఒత్తిడి తెస్తాం

**జర్పుల దశరథ్‌నాయక్, జడ్‌పిటిసి - కడ్తాల్**



కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలకు చెందిన చిరువ్యాపారులు, నిరుద్యోగుల ప్రయోజనార్థం గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో కడ్తాల్ మండల కేంద్రంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను వెంటనే ప్రాంభించేలా సంబంధిత అధికారులపై ఒత్తిడి తెస్తాం. షాపింగ్ కాంప్లెక్స్ వినియోగంలోకి వస్తే అనేకమంది చిరువ్యాపారులకు మేలు చేకూరుతుంది. నిర్మాణం పూర్తయిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించడంలో అధికారులు అలసత్వం చూపితే నిరుద్యోగులు, చిరువ్యాపారులు, ప్రజలతో కలిసి బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడ్తాం.

# మాడ్గులలో రామజన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అక్షింతల వితరణ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 08): మాడ్గుల మండల కేంద్రంలో సోమవారం రామభక్తులు, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో రామజన్మ భూమి తీర్థ క్షేత్రట్రస్ట్ ద్వారా అందిన అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామభక్తులైన మాడ్గుల ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, బిజెపి ఓబిసిమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు గౌని మల్లేష్‌గౌడ్, బిజెపి మాడ్గుల మండల ఉపాధ్యక్షులు ఎర్కలి కాటంగౌడ్‌ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇంటింటికి తీరుగుతూ స్వామివారి అక్షింతలను పంపిణీగావించారు. అంతకుముందు ఆదివారం రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ద్వారా అందిన అక్షింతలను స్థానిక ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ వాసవిక్లబ్ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు పోలిశెట్టి సురేష్‌గుప్త, బిజెపి సీనియర్ నాయకులు రావిరాల మహదేవశర్మ, బిజెపి ఓబిసిమోర్చా మండల అధ్యక్షులు ఈరమల్ల శ్రీనివాస్‌గౌడ్, బిజెవైఎం మండల మాజీ అధ్యక్షులు గౌని చంద్రశేఖర్‌గౌడ్, రామభక్తులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.



# ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

★21 వేల చొప్పున అందించిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 08): రోడ్డు ప్రమాదంలో ప్రమాదాన్ని గురైన బాధితులకు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందించారు సోమవారం మండల పరిధిలోని మన్నెగూడ గ్రామంలో ఎగిరిశెట్టి రాజు, ఎగిరిశెట్టి సుదర్శన్, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలకు గురైనారు. బాధితులకు అండగా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ దాసారం రాజు, వీరు రాజు సుదర్శన్ లు వెల్ఫేర్ ట్రస్ట్ నుండి ఒక్కొక్కరికి 21,000 చొప్పున చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కుమ్మర సంఘం అధ్యక్షులు బాలయ్య, ప్రధాన కార్యదర్శి దునుకు వేలాద్రి, కందుకూరు మండలం సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి రవి, ప్రధాన కార్యదర్శి ఆలూరి జంగయ్య, ఎగిరిశెట్టి పద్మమ్మ, ఎగిరిశెట్టి నరసింహ, ఎగిరిశెట్టి అంజన్న, కుమ్మరి సాంబయ్య పాల్గొన్నారు. శాలివాన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ వైస్ చైర్మన్ ప్రధాన కార్యదర్శి, సంఘం సభ్యులు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత వైద్యం సద్వినియోగం చేసుకోవాలి : ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కేఎల్ఆర్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి08):జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలు ఉచిత వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి. జల్ పల్లి మున్సిపాలిటీ ఉస్మాన్ నగర్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం కేఎల్ఆర్ ప్రారం భించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యంతోపాటు ఇక్కడ డాక్టర్లు ఉచిత మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ ఉపసర్పంచ్ షేక్ జహంగీర్, మాజీ సర్పంచ్ అబ్దుల్లా, తయ్యాబ్ దయాని, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





నేదునూరు మాజీ సర్పంచ్ బద్దుల మల్లయ్య యాదవ్ దశదిన కార్యక్రమంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ యండి అఫ్జల్ బేగ్, సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి, నారమోని నర్సింహా, వరికుప్పల బాబు,పడుమటి మహిపాల్ రెడ్డి,హనుమంత్ నాయక్, కుందేళ్ల బాలకృష్ణ ముదిరాజ్, గ్రామ పెద్దలు గంగుల వెంకట్ రెడ్డి, ఉన్ని వెంకటయ్య,నల్లి శ్రీధర్ ముదిరాజ్, పోలేమోని నాగేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.మేజర్ న్యూస్, కందుకూరు

## ప్రొగ్రెసివ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గం ఏర్పాటు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రొగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గంకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంవద్ద అంబేద్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏన్నుకున్నారు. పి.ఎ.ఎ.ఐ. రాష్ట్ర అధ్యక్షులుగా యేనుగుల వీరాంజనేయులు ఏకగ్రీవంగా ఏన్నికయ్యారు. సీనియర్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఈ. వెంకటయ్య,మురళీధర్,యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా అబ్బగోని ఆశోక్‌గౌడ్,డి. చెన్నకేశవరావు పటేల్,సంయుక్త కార్యదర్శులుగా ఎస్. ఆశోక్,కుంభం నరేందర్‌రెడ్డి,పి.కృష్ణవేణి,వర్కల బాల్‌రాజ్,కార్యదర్శులుగా మొకిరాల ఉగ్రసీన్,టి.వి. జర్నలిస్ట్ సహస్ర ఏన్నికయ్యారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరిగా సిహెచ్. విజేందర్,పబ్లిసిటీ సెక్రెటరిగా జె. ఆడవయ్యలు ఏన్నికయ్యారు. కల్చరల్ సెక్రెటరిగా వి. బుచ్చిబాబు, కోశాధికారిగా కుంభం మంజులారెడ్డిలు ఏన్నికయ్యారు. మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఏన్నికయినట్లు నూతన కార్యవర్గం ప్రతినిధులు తెలిపారు. నూతన కార్యవర్గంలో మరో 15 మందిని తీసుకోనున్నట్లు,త్వరలో జరుగనున్న కార్యవర్గ సమావేశంలో వారి పేర్లనుసైతం ప్రకటించడం జరుగుతుందని నూతన రాష్ట్ర అధ్యక్షులు యేనుగుల వీరాంజనేయులు తెలియజేశారు.

## నిర్దిష్ట గడువులోపు సి.ఎం.ఆర్.లక్ష్యాన్ని సాధించాలి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నిర్దిష్ట గడువులోపు సి.ఎం.ఆర్.(కస్టమ్ మిల్లింగ్ రైస్)లక్ష్యాన్ని సాధించేలా పకడ్బందిగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతోకల్సి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్లతో సి.ఎం.ఆర్. ప్రగతిపై ప్రత్యేకంగా సమీక్షా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమార్ మాట్లాడుతూ అభయ హస్తం గ్యారంటీలకు సంబంధించి ప్రజలనుంచి స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్లను సూచించారు. ఏలాంటి తప్పిదాలకు తావు లేకుండా నిర్ణీత గడువులోపు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ తీరును పూర్తిఅయ్యేలా తగిన ప్రణాళికబద్ధంగా వ్యవహారించాలన్నారు. రోజువారిగా వాటిని పరిష్కరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి,అదనపు కలెక్టరు మధుసూదన్,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినులకు మోడల్ పేపర్లను పంపిణీ చేసిన మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సాలర్– ఈ మిల్లత్ తరపున మజ్లీస్‌పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ సోమవారం దారుస్సలామ్‌లో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌తోకల్సి విద్యార్థినులకు ఉచితంగా ఆరు సబ్జెక్టులకు సంబంధించిన ఆన్ ఇన్ వన్ బుక్కులను అందజేశారు. ఈ కార్యక్రమలంఓ పలువురు ఏమ్మెల్యేలు,ఏమ్మెల్సీలు,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి





ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 8): కారు మోటార్ సైకిల్ ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృాఎతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్ర చోటు చేసు కుంది. ఈ సంఘటనకి సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్ర సమీపంలోగురు నానక్ ఇంజనీరింగ్ కళాశాల ముందు అకస్మాత్తుగా కారు మోటార్ సైకిల్ ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృాఎతి చందారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదం గల కారణాలు పరిశీలించినట్టు తెలిపారు. మృాఎతులు యాచారం మండలం చింతపట్ల గ్రామానికి చెందిన శివకుమార్ 31, రహీం 40గ గుర్తించినట్టు తెలిపారు. ఇద్దరు యువకుల మృాఎతదేహాలను పోస్టుమార్టంకు తరలించి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## సిఈఐఆర్ యాప్‌తో మొబైల్ ఫోన్ రికవరీ

★ బాధితుడికి అందజేసిన దోమ ఎస్ఐ రవిగౌడ్

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 08)ః దొంగిలించబడ్డ మొబైల్ ఫోన్ను సిఈఐఆర్(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) యాప్ ద్వారా రికవరీ చేసుకొని బాధితుడికి అందజేసినట్లు ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు. దోమ మండల పరిధిలోని బాస్ పల్లి గ్రామానికి చెందిన కుందేల రామకృష్ణ అనే వ్యక్తి గత సంవత్సరం అక్టోబర్ 25వ తేదిన గ్రామంలో జరుగుతున్న దుర్గామాత నిమజ్జన వేడుకల్లో గుర్తు తెలియని వ్యక్తులు మొబైలు ఫోన్ దొంగిలించారు. దీంతో దొంగించిన విషయం గుర్తించిన అతను వెంటనే పోలీస్ స్టేషన్ వెళ్లి పోలిసులకు ఫిర్యాదు చేశారు. కేసు రిజిస్టర్ చేసుకున్న పోలీసులు.. సిఈఐఆర్ యాప్ ద్వారా మొబైల్ ఫోన్ కు సంబంధించి వివరాలను నమోదు చేసి బ్లాక్ చేశారు. ఈ మేరకు శనివారం మొబైల్ఫోన్ వినియోగిస్తున్న వ్యక్తిని పోలిసులు గుర్తించారు. అతని వద్ద ఉన్న సెల్ ఫోన్ నెంబర్ ఆధారంగా అతని వివరాలను సేకరించి దొంగిలించిబడ్డ మొబైల్ఫోన్ను స్వాదీనం చేసుకున్నారు. వెంటనే మొబైల్ఫోన్ పోగోట్టుకున్న బాధితుడికి సమాచారం అందించి వారికీ అందజేశారు. దొంగల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని దోమ ఎస్ఐ రవిగౌడ్ సూచించారు.

## ఇంటింటికి రామజన్మభూమి ఆక్షింతల వితరణ కార్యక్రమం

★ పాల్గొన్న సర్పంచ్ పాపిరెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 08)ః శ్రీరామ జన్మభూమి అక్షింతల వితరణ కార్యక్రమం నా చేతుల మీదుగా జరగడం పూర్వజన్మల సుకృతం అని సర్పంచి పాపి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీరామచంద్రమూర్తి అక్షింతల వితరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కులాలకు మతాలకు అతీతంగా గడపగడపకు హిందూ బంధువులందరికీ శ్రీరామచంద్రమూర్తి అక్షింతల అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, రామస్వామి, సంతోష్, శివశంకర్, పోచయ్య, భూపాల్, శివకుమార్, అజయ్, ప్రభాకర్, రాజు, గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వై.అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి08):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి నెల రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి.

## గృహిణి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి08):

మహిళ అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.రాజేష్ ప్రధాన్,అతని భార్య సస్మిత సాహూ రెండు నెలల క్రితం ఒడిశా రాష్ట్రం నుండి తుక్కుగూడ గ్రామానికి వలస వచ్చారు. అతని భార్య సస్మిత సాహూ వయస్సు 20 సంవత్సరాలు. తుక్కుగూడలోని అగ్రజా హోటల్లో పని చేస్తున్నారు. అయితే ఈ నెల 4న రెండు గంటల సమయంలో రాజేష్ ప్రధాన్ పనికి వెళ్ళాడు. ఆ సమయంలో అతని భార్య ఇంట్లో ఉంది. తర్వాత మూడు గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చి చూడగా అతని భార్య ఇంట్లో కనిపించలేదు. తడు ఆమె మొబైల్ ఫోన్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో ఆమె గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల్లో వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు మేరకు ఎస్సై పి.కే.మధుసూదన్ దర్యాప్తు చేపట్టారు.

## మంటల్లో కాలుతున్న గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం






మొయినాబాద్ మేజర్ న్యూస్ : మంటల్లో తగలబడి పోతున్న గుర్తు తెలియని మహిళ మృాతదేహం లభ్యమైన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది పోలీసులు సీఐ పవన్ కుమార్ రెడ్డి ఏసిపి ప్రశాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బాకారం రెవెన్యూ శివారులో గల ఓ రిసార్ట్స్ వెళ్లే రోడ్డు ప్రక్కన పొల్లాల్లోకి వెళ్లే మట్టి రోడ్డుపై ఓ గుర్తు తెలియని మృాఎతదేహం మంటల్లో కాలిపోతున్న విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు సమాచారం అందుకున్న పోలీసులు సీఐ పవన్ కుమార్ రెడ్డి ఏసిపి జగదీశ్వర్ రెడ్డి రాజేందనగర్ అడిషనల్ డిసిపి సాధన ర్మ్షీ పెరమాల్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు కాలిపోతున్న మృాఎతదేహాన్ని నీళ్లతో మంటలు ఆర్పి దర్యాప్తు నిర్వహించామని ఏసిపి ప్రశాంత్ రెడ్డి తెలిపారు ఏసిపి మాట్లాడుతూ ఎవరో గుర్తుతెలియని మహిళ అందాజ (20) నుండి(25 ) మధ్య వయసు ఉంటుంది ఆమెను గుర్తుతెలియని కొందరు దుండగులు ఎక్కడో ఉరివేసి చంపి అక్కడికి తీసుకొచ్చి మృాఎతదేహాన్ని గుర్తు పట్టకుండా పెట్రోల్ పోసి తగలబెట్టిన ఆనవాలు ఉన్నట్లు ఆయన తెలిపారు మృాఎతదేహం దగ్గర సగం కాలిపోయి ఉన్న ఒక సెల్ ఫోను మాత్రమే దొరికిందని తెలిపారు క్లూస్ టీమ్ డాగ్ స్క్వాడ్ సహాయంతో వివరాలు స్వీకరించి త్వరలోనే నేరస్తులను గుర్తిస్తామని తెలిపారు ఉస్మానియా ఆసుపత్రి డాక్టర్ల ద్వారా మృాఎతదేహానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించి డెడ్ బాడీని ఉస్మానియా ఆస్పత్రికి తరలిస్తామని ఆయన తెలిపారు.

# ఉచితంగా కండ్లు లేని వారికి ఆపరేషన్

- కాళ్లు లేని వారికి వీల్ చైర్లు
- హై కోర్ట్ అడ్వకెట్ శర్మ



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 08)፡ మానవ సేవయే మాధవ సేవ అంటూ మనిగండ్ల కిష్టయ్య అండ్ సన్స్ ముందుకెళ్తున్నారురు. సేవ గుణమున్న దాతలు మనిగండ్ల కిష్టయ్య అండ్ సన్స్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచితంగా పది వీల్ ఛైర్ లు,ఎనిమిది మందికి కంటి ఆపరేషన్ చేయించారు. ఈ సందర్భంగా... పేద వికలాంగులకు వీల్ చైర్ లు అందించేందుకు.. ముఖ్య అతిథులుగా హైకోర్టు అడ శర్మ ,కాచిగూడ రైల్వే స్టోర్ ఇంచార్జ్ రజిని లు హాజరై వీల్ చైర్ లు అందించారు.సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ, సంపన్ బోల్ గ్రామంలో వారు మాట్లాడుతూ... మేము సేవ కోసం మాకు తోచిన సహాయం చేస్తున్నాము. ఇంకా భగవంతుని కృప కటాక్షాలతో ఇలాంటి సేవలు ముందు ముందు మరెన్నో చేస్తామని తెలిపారు. ముఖ్యఅతిథి రజిని మాట్లాడుతూ ఇలాంటి సేవలు చేయడము ఆ భగవంతుని కృపాకరటాక్షం వీరి పైన ఉన్నందుకే ఇలాంటి సేవలు నిర్వహిస్తున్నారని కాలు లేక ఇంట్లో ఒక మూలకు పడి ఉన్న వారిని బయట ప్రపంచాన్ని చూపించేలా వీల్ చైర్ ఇవ్వడం అదే క్రమంలో ప్రపంచాన్ని చూడడానికి కళ్ళు ఆపరేషన్ చేయించడం నిజంగా గర్వకారణం అన్నారు. దాతలు మరవరైనా సరే ఇలాంటి సేవాగుణం ఉండి ముందుకు వస్తే ప్రపంచం మొత్తం మెచ్చుకునేలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్నిగండ్ల కిష్టయ్య అండ్ సన్స్, కీసరగుట్ట బోర్డ్ మెంబర్ నాగరాజ్ గుప్తా, శంకర్, మణిగండ్ల శ్రీనివాస్, ప్రవీణ్, సంజయ్, ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని మణిగండ్ల కృష్ణయ్య అండ్ సన్స్ కు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వారికి ధన్యవాదాలు తెలిపినారు.

## తాండూరు మండలంలో ప్రజా పాలన
# ధరఖాస్తుల ఎంట్రి ప్రక్రియ షురూ

★ 26 కంపూటర్లలో 24 గంటల పాటు కొనసాగతున్న ధరఖాస్తుల నమోదు



ధరఖాస్తులను ఎంట్రీ చేస్తున్న ఆపరేటర్లు

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 08)፡ తాండూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గత నెల 28వ తేదీ నుండి ఈ నెల 6వ తేదీ నాటికి గ్రామాల్లో ప్రజా పాలన ధరఖాస్తులు స్వీకరించిన విషయం విధితమే. ధరఖాస్తులను తాండూరు మండల పరిషత్ కార్యాలయంతో పాటు తహసిల్దార్, మండల విద్యాధికారి కార్యాలయంలో 26 కంప్యూటర్లను ఏర్పాటు చేసి ధరఖాస్తులను నమోదు చేస్తున్నారు. తాండూరు మండంలంలో వచ్చిన 15,283 ధరఖాస్తులతో పాటు మరో 4,045 ధరఖాస్తు ఫారాలను కంప్యూటర్ ఆపరేటర్లు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో ధరఖాస్తులను కంప్యూటర్‌లో పొందుపరుస్తున్నారు. ప్రతి రోజు రెంటు షిఫ్ట్‌ల్లో ప్రతి రోజు 26 మంది ఆపరేటర్లు, 26 కంప్యూటర్లల్లో నమోదు కొనసాగిస్తున్నారు. ఈ నమోదును తాండూరు తహసిల్దార్ తారాసింగ్, ఎంపిడిఓ సుదర్శన్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి రతన్‌సింగ్‌లు పర్యవేక్షిస్తున్నారు. ఈ నెల 17వ తేదీ వరకు డాటా ఎంట్రీ పూర్తి చేసేలా చర్యలు చేపట్టారు.

## నేడు గాయత్రి పాఠశాల ఆధ్వర్యంలో
# విద్యార్థులకు పోటీలు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 8): స్వామివివేకానంద జయంతిని పురస్కరించుకొని స్థానిక గాయత్రి పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం కొడంగల్ మండల స్థాయిలో పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, దేశభక్తి గీతాలు అనే అంశాలపై పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ రాము సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొడంగల్ పట్టణ శివారులోని యాద్గీర్ రోడ్డులో గల సిద్ధార్థ పాఠశాలలో ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలు ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు, సాంకేతికత యొక్క ప్రయోజనాలు, అప్రయోజనాలు అంశంపై ఉపన్యాస పోటీలు ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, నీకు నచ్చిన దేశ భక్తి గీతాన్ని లయబద్ధంగా, మధుర స్వరంతో పాడి వినిపించడం అనే అంశంపై దేశభక్తి గీతాల పోటీలు మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కొడంగల్ మండల స్థాయిలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కౌన్సిలర్ మోముళ స్వాతి రాజ్ కుమార్ నివాసంలో సత్యనారాయణ వ్రతం పూజలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ మేజర్‌న్యూస్ (జనవరి 08)፡ వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డు కౌన్సిలర్ మోముళ స్వాతి రాజ్ కుమార్ నివాసంలో సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసన సభసబాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, కిషన్ నాయక్, పరుషురామ్, విజయ్, సాయి క్రిష్ణ, ప్రకాష్, మోముళ భరత్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## మన్నెగూడలో సూర్య నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



పూడూర్, మేజర్ న్యూస్ (జనవరి 08)፡ మన్నెగూడలో సూర్య తెలుగుతు దినప త్రిక 2024 సంవత్సర నూతన క్యాలెండర్‌ను పార్టీ నాయకులు ఆవిష్కరింరు. పూడూర్‌మండల సూర్య రిపోర్టర్ శ్రీరాములు ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నాయకులు బుల్లెట్ రాజు, కాటమ్ రాంచంద్రయ్య, శ్రీనివాస్, నర్సిములు, ముజుర్ ఉస్సెన్, పాష తదితరులు ఉన్నారు.

# వర్ధా శంకరుడి పూజలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్‌మేజర్ న్యూస్ (జనవరి 08)፡ కాంగ్రెస్ పార్టీ సినియర్‌నాయకులు చామల రఘుపతి రెడ్డి నివాసంలో నిర్వహించిన వర్ధా శంకరుడి పూజ లో తెలంగాణ శాసనసభ సబాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను రఘుపతి రెడ్డి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# 10న కలెక్టరేట్‌లో జాబ్ మేళ

**జిల్లా ఉపాది కల్పన శాఖ అధికారిణి ఎం.వై.నిర్మల**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 08)፡ జిల్లాలోని నిరు ద్యోగ యువతి యువకులకు, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం – మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 10న, ఉదయం 11గంటల నుంచి 2 గంటల వరకు కలెక్టరేట్ లో జిల్లా ఉపాధి కల్పన శాఖ కార్యాలయం ఎస్ – 9లో జాబ్ మేళా నిర్వహిస్తునట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై. నిర్మల తెలిపారు. ఈ జాబ్ మేళాలో పే.టి.ఎం. కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూ లు తీసుకుంటారని అన్నారు. ఇందులో ఎఫ్.ఎస్.ఈ, ఎల్.పి.ఏ, ఎస్.జీ.ఎల్, టి.ఎల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులై న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూ కు హాజర్ కావాలని ఆమె సూచించారు. అదనపు వివరాలకు 7386809422 కు సంప్రదించ వచ్చని ఆమె తెలిపారు.

# గౌతాపూర్‌లో అయోధ్య అక్షంతల వితరణ

★ ఇంటింటికీ అయోధ్య రాముడి పవిత్ర అక్షింతలు
★ ఘన స్వాగతం పలుకుతున్న భక్తులు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 08)፡ తాండూరు మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో తాండూర్ మండలకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జన్య నాగప్ప ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ శ్రీరాముని అక్షంతలను వితరణ చేశారు. ప్రతి ఇంటిలో దేవుడి గుడి దగ్గర అక్షంతలను పెట్టి ఇంటిలో 5 దీప్రాంతాలను వెలిగించి జై శ్రీరామ్ అని జపిస్తూ ఇంటిలో ఉన్న కుటుంబ సభ్యులు ఆ అక్షంతలను తలపై పోసుకుంటూ దేవుని స్మరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాసనం వెంకటరెడ్డి, రాసనం మల్ రెడ్డి, షేకాపురం జనార్దన్ రెడ్డి, యువకులు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# రాంచెరువు, గుండ్ల కుంటలో అక్రమంగా చేపలు పడుతున్న వ్యక్తులను అడ్డుకున్న ముదిరాజ్ మత్స్యకారుడు జంగయ్య ముదిరాజ్

## పోలీసులకు అప్పగింత, ఫిర్యాదు

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 08):
చెరువు, కుంటలోని చేపలను అక్రమంగా పట్టిస్తున్న నలుగురు వ్యక్తులను ముదిరాజ్ మత్స్యకారుడు మేడబోయిన జంగయ్య ముదిరాజ్ అడ్డుకొని పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామ పరిధిలోని రాంచెరువు, గుండ్ల కుంటలలో అదే గ్రామానికి చెందిన కొట్టి అనిల్‌రెడ్డి, కొట్టి కద్దురెడ్డి, కె.వీరేశం, కె.మల్లేషంలు అక్రమంగా చెరువు, కుంటలోని చేపలను సోమవారం ఉదయం పట్టిస్తుండగా, సదరు చెరువు, కుంటల్లో చేప పిల్లలను వదిలి జీవనోపాధి పొందే ముదిరాజ్ మత్స్యకారుడు జంగయ్య ముదిరాజ్ వారిని అడ్డుకొని పోలీసులకు చర వాణిలో సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకున్న పోలీసులు చేపలను పట్టిస్తున్న వ్యక్తులను, పట్టుకున్న చేపలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు జంగయ్య ముదిరాజ్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జంగయ్య ముదిరాజ్ విలేకరులతో మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గ్రామానికి చెందిన
ముదిరాజ్ మత్స్యకారులం సదరు చెరువు, కుంటలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని, మిషన్‌కాకతీయ కింద ఆ చెరువు, కుంటను 2015లో నాటి ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి స్వయనా పూడికతీత పనులను ప్రారంభించగా, అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అన్ని అనుమతులతోనే చేపలను వదిలి పెంపకం చేపడుతున్నామని, ఆ భూమి తమదని గ్రామానికి చెందిన అనిల్‌రెడ్డి, కద్దురెడ్డిలు తమను భయభ్రాంతులకు గురి చేస్తూ చేపలను పట్టుకుంటారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి పునరావృతం అయితే ఊరుకునేది లేదని, పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని జంగయ్య ముదిరాజ్ కోరారు.